# మనం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి

బుధవారం । 4 । ఫిబ్రవరి । 2026 పేజీలు: 7




## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు

# అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం

- మునిసిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుంది...
- కొల్లాపూర్ మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగిరి తీరాలి...
- మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు....



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 3 (మనం బ్యూరో): మున్సిపాలిటీలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలోని 1వ. వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పసుల సుజాత వెంకటేష్ కు మద్దతుగా

-మిగతా 2లో



# చే జారింది..!

-అధికార పార్టీ అభ్యర్థులమే.. కానీ స్వతంత్రులమయ్యాం!

-బీ ఫామ్స్ సమయానికి ఇవ్వక గుర్తును కోల్పోయిన కాంగ్రెస్ అభ్యర్థులు.

-పార్టీ సింబల్స్‌కు బదులు స్వతంత్రులుగా మారిన వైనం.

2

## జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సిబ్బంది

# ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



- ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లకు సిద్ధం...
- రెండోవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియతో మున్సిపాలిటీలకు ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి....
- నాగర్కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్....

2



## మున్సిపల్ అధికారులు తప్పులకు

# ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్

2

# చే జారింది..!

**-అధికార పార్టీ అభ్యర్థులమే..**
**కానీ స్వతంత్రులమయ్యాం!**
**-బీ ఫామ్స్ సమయానికి ఇవ్వక గుర్తును కోల్పోయిన కాంగ్రెస్ అభ్యర్థులు.**
**-పార్టీ సింబల్స్ కు బదులు స్వతంత్రులుగా మారిన వైనం.**

(వనపర్తి ఫిబ్రవరి 3 మనం న్యూస్ ప్రతినిధి)వనపర్తి మున్సిపాలిటీలో కౌన్సిలర్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన ఇద్దరు అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి పార్టీ బీఫామ్స్ అందజేయడంలో వెనకబడడంతో పార్టీ సింబల్ కు నోచుకోకుండా పోయారు. రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థులుగా టికెట్లు కేటాయించేందుకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి



అధ్యక్షులు శివసేనారెడ్డిలు గత కొన్ని రోజులుగా కసరత్తు ప్రారంభించి చివరి సమయంలో అభ్యర్థులకు బీఫారమ్స్ అందజేయడంలో ఆలస్యం చేయడం వల్ల అధికార పార్టీ సింబల్ కోల్పోయి స్వతంత్ర అభ్యర్థులుగా మిగిలిపోయారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన ఇరువురు అభ్యర్థులు 25వ వార్డు నుంచి పోటీ పడడంతో వారిని ఒప్పించి బీఫారమ్స్ ఇచ్చే లోపు సమయం దాటిపోయింది. 25వ వార్డు నుంచి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ కోడలు లక్ష్మి పోటీపడ్డారు. లక్ష్మి ని ఏడవ వార్డుకు వెళ్లాలని సూచించినప్పటికీ ఆమె వెళ్లకపోవడంతో ఆమె స్థానంలో మాజీ కౌన్సిలర్ నక్క రాములు సతీమణికి సుజాతకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించారు. అదే సమయంలో 25వ, వార్డు నుంచి కదిరే రాములు యాదవ్ కు బి ఫామ్స్ అందించినప్పటికీ సమయం దాటిపోవడంతో అధికారులు పార్టీ గుర్తులు కేటాయించేందుకు తిరస్కరించారు. ఈ మేరకు వారిద్దరికీ అధికార పార్టీ సింబల్ చేతి గుర్తుకు బదులు స్వతంత్ర అభ్యర్థులుగా రావడంతో చేదు అనుభవం ఎదురయింది.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం

**మొదటి పేజీ తరువాయి**



మంగళవారం మంత్రి ప్రచారం నిర్వహించారు. కొల్లాపూర్ లో గడపగడపకు ప్రచారానికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ, పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి అభ్యర్థించారు. కొల్లాపూర్ మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఆదర్శ మున్సిపాలిటీగా కొల్లాపూర్ ను అభివృద్ధి పదంతో పాటు అన్ని రంగాలలో తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. కొల్లాపూర్ పట్టణంలో 19 వార్డులకు గానూ 19 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కొల్లాపూర్ మున్సిపాలిటీలో ఎలాంటి పరిపాలన చేశారో ప్రజలకు తెలుసు. కబ్జాలు, దౌర్జన్యాలు, లాలూచీలను పట్టణ వాసులు ఇంకా మరిచిపోలేదు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోతుందని తెలిసి కూడా ధనబలం ఉన్న నేతను నా మీద కోపంతో కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ గా పంపించారు. డబ్బులతో ఓటర్లను కొందామని చూస్తున్నారు. మళ్లీ అలాంటి ఆగడాలు పునరావృతం ఉండాలంటే.. కొల్లాపూర్ పట్టణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే.. నిజాయితీ పాలన, అభివృద్ధి పనులు కొనసాగుతాయని, కక్ష్య సాధింపులు ఉండవని చెప్పారు. అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని పుర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ అధికారులు తప్పులకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్**



మహబూబ్ నగర్, 03ఫిబ్రవరి, (మనం ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి తప్పులకు తావివ్వకూడదని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు.మంగళవారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, తహసీల్దారులు, మండల ఎంపీడీవోలకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పిబ్రవరి 3 న సాయంత్రం 3.00 గంటల వరకు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థిత్వ ఉపసంహరణకు గడువు ముగుస్తుందని స్పష్టం చేశారు.ఉపసంహరణ ప్రక్రియ పూర్తైన అనంతరం మిగిలిన అభ్యర్థుల వివరాలను నమూనా-7 (ఫారం-7) లో నమోదు చేయాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ను సక్రమంగా రూపొందించాలని, నమూనా-7 తయారు చేసే సమయంలో అత్యంత జాగ్రత్త వహించాలని తెలిపారు.

మొదట రాజకీయ పార్టీల బీ-ఫారమ్లు ఆధారంగా ఆయా అభ్యర్థులకు సరైన గుర్తులు కేటాయించాలని, అనంతరం స్వతంత్ర అభ్యర్థులు కోరుకున్న విధంగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వారికి గుర్తులు కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్, డి.ఆర్.డి.ఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, మాస్టర్ శిక్షకులు బాలు యాదవ్ బైకాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**- ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లకు సిద్ధం...**
**- రెండోవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియతో మున్సిపాలిటీలకు ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి....**
**- నాగర్కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్....**



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 3 (మనం బ్యూరో): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నాగర్కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలకు జరుగుతున్న ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

మంగళవారం కలెక్టరేట్లో ఎన్నికల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలిసి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,.. జిల్లాలోని నాగర్కర్నూల్ మున్సిపాలిటీలో 49 పోలింగ్ కేంద్రాలు, కల్వకుర్తి మున్సిపాలిటీలో 44 పోలింగ్ కేంద్రాలు, కొల్లాపూర్ మున్సిపాలిటీలో 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి మున్సిపాలిటీకి అదనంగా 20 శాతం సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు.

మొత్తం 131 పోలింగ్ కేంద్రాలకు గాను 159 మంది ప్రిసైడింగ్ అధికారులు, 159 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 474 మంది ఇతర పోలింగ్ అధికారులు (ఓపిఓలు) ను ఆయా మున్సిపాలిటీలకు కేటాయించామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నలుగురు సిబ్బందిని నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నెల 11న. జరగనున్న పోలింగ్ సందర్భంగా 131 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు పోలింగ్ జరిగే రోజున వెబ్కాస్టింగ్ ద్వారా రికార్డింగ్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రతి మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేకంగా అలంకరించి ఒక్క మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు డీఈవో రమేష్ కుమార్, సీతారాం నాయక్, సింహ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలి

**- ఎంపీడీవో శంకర్ నాయక్**
**- మండలంలోని గ్రామాల సర్పంచ్‌లకు సన్మానం**




చారకొండ,ఫిబ్రవరి03(మనం న్యూస్): మండలంలోని గ్రామాలలో గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం చారకొండ మండల కేంద్రం రైతు వేదిక భవనం లో మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో సర్పంచ్ లకు ఎంపీడీవో శంకర్ నాయక్ అధ్యక్షతన సన్మానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తాసిల్దార్ ఉమా,మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామాలలోని సర్పంచ్ లు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని,గ్రామంలోని సమస్యలను ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి సర్పంచ్ లకు సహకరించినప్పుడే గ్రామల అభివృద్ధి సాగుతుందని,కనుక పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ లకు అందుబాటులో ఉంటూ సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామ ప్రజలు గుర్తిస్తారని అన్నారు.అదేవిధంగావివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శుల సహకారం ఉండాలని,అప్పుడే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు.కార్యక్రమంలో ఎంపీఓ నారాయణ, సూపర్డెంట్ లచ్చిరాం,ఏపీవో లక్ష్మయ్య,ఏపిఎం శ్రీనివాసులు,పంచాయతీరాజ్ ఏఈ దివ్య రాణి, వివిధ శాఖల అధికారులు,చారకొండ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్,శిరసనగండ్ల సర్పంచ్ కామెల్ల రామస్వామి,తురకలపల్లి సర్పంచ్ సహదేవ్,సారా బండ తండా సర్పంచ్ లక్ష్మి,కమల్ పూర్ సర్పంచ్ రవికుమార్,తిమ్మాయిపల్లి సర్పంచ్ పార్వతమ్మ,జూపల్లి సర్పంచ్ అనూష,

జేపల్లి సర్పంచ్ అమీనా అశోక్,గోకారం సర్పంచ్ పరుశురాములు,చంద్రాయన్ పల్లి సర్పంచ్ శంకర్ ముదిరాజ్,అప్పారెడ్డిపల్లి సర్పంచ్ సురేష్ నాయక్,గైరాన్ తండా సర్పంచ్ బోడి శివరాం,అగ్రహారం సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,రామచంద్రాపురం సర్పంచ్ జ్యోతి రామ్ రెడ్డి,శాంతి గూడెం సర్పంచ్ శిరీష రామకృష్ణ,మర్రిపల్లి సర్పంచ్ తేజశ్రీ,గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పరిపాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చీఫ్ మినిస్టర్స్ కప్ నో వినియోగించుకోండి

**నేడు జూనియర్ కళాశాలలో సీఎం కప్ ఆట పోటీలు ప్రారంభం**

అడ్డాకుల ఫిబ్రవరి 3 (మనం న్యూస్): మండల కేంద్రం జూనియర్ కళాశాల ప్రాంగణంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడాల పోటీలు బుధవారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథులుగా మండల తాసిల్దార్ ,మండల పరిషత్ అధికారి, మండల విద్యాధికారి పాల్గొంటారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలలో కబడ్డీ, కో కో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలలో రిజిస్ట్రేషన్ చేసుకున్న బాలురు, బాలికలు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ప్రతి గ్రామపంచాయతీ పాఠశాలల నుండి విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొంటారు. ప్రతి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాలు ఆడించేందుకు సిద్ధంగా ఉన్నారు. ముందు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు సంబంధిత రిజిస్టర్ ఫామ్ ను తప్పనిసరిగా క్రీడాకారులు తీసుకొని క్రీడాలకు హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ ప్రకాష్, పి ఈ డి మంజుల, ఉపాధ్యాయులు రాఘవేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, ఒక ప్రకటనలో తెలిపారు.



# శాంతియుత నిరాహార దీక్ష ఇక ఉద్యమ పోరాటం

**- 64వ రోజుకు చేరిన ఎర్రవల్లి దీక్షలు**

చారకొండ ఫిబ్రవరి03(మనం న్యూస్): ఎర్రవల్లి ఎర్రవల్లి తండా గ్రామాల ప్రజలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 64వ రోజుకు చేరింది.ఎర్రవల్లి ముంపు బాధితులు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వానికి,అధికారులకు ఎలాంటి హాని కలిగించకుండా శాంతియుతంగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది.కానీ ఇప్పటికీ ప్రభుత్వం కానీ,అధికారులు కానీ మమ్ములను పట్టించుకోకుండా,చిన్న చూపు చూస్తూ మా దీక్షలను నీరుగార్చాలని చూస్తున్నారు.కూత వేట దూరంలో(12 కిలోమీటర్లు) ఉన్న ముఖ్యమంత్రి స్వగృహం అయినా గాని మా గ్రామం పైన అధికారులకు,ప్రజాప్రతినిధులకు ప్రేమ అనేది లేదు.మేము చేస్తున్న పోరాటం న్యాయమైన పోరాటం మా హక్కులను మేము కాపాడుకోవడానికి మా గ్రామాలు ముంపుకు గురికాకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ రద్దుచేసి జలసామర్థ్యం తగ్గించాలని చేస్తున్న పోరాటం. ఇకనుండి విస్తృత రీతిలో ఉద్యమం చేపడతామని ఇరు గ్రామాల ప్రజలు అంటున్నారు.దీక్షలో ఎర్రవల్లి,ఎర్రవల్లి తండా ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా అంబటి రాంబాబు వ్యాఖ్యలు

**- వనపర్తి జిల్లా కేంద్రంలో టీడీపీ నిరసన**



వనపర్తి, జనవరి 3 ( మనం న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ సీపీ పార్టీ రాజకీయాలను దిగజారుస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పక్కదారి పట్టించాలనే ఉద్దేశంతోనే వైసిపి నేత అంబటి రాంబాబు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడం అత్యంత ఖండనీయమని పేర్కొన్నారు.

ఈ వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ బి. రాములు మాట్లాడుతూ, అంబటి రాంబాబు నోటికి వచ్చినట్లు మాట్లాడటం ద్వారా తన రాజకీయ అప్రౌఢతను చాటుకున్నారని విమర్శించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ అసభ్య వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి హానికరమని అన్నారు.

ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్న వైసిపి, దారి మళ్లించే రాజకీయాలకు పాల్పడుతోందని, అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె. లక్ష్మయ్య, హోటల్ బలరాం, చిట్యాల బాలరాజు, జి. చిన్న బాలయ్య, గంధం నాగరాజు, ఆవుల శ్రీను, మేదర్ బాలయ్య, డి. బాలరాజ్, కొత్తగొల్ల శంకర్, కె. గిరి, రాజ మేస్త్రి, అప్పాయిపల్లి బాలయ్యతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్‌కు అవసరమైన సిబ్బందిని కేటాయింపు

మహబూబ్ నగర్, 03ఫిబ్రవరి, (మనం ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో భాగంగా రెండవ రాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు శ్రీమతి కాత్యాయని దేవి, ఐ. ఏ.ఎస్ సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

జిల్లాలోని మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ,భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.అన్ని మున్సిపాలిటీ లలోమొత్తం 82 వార్డులు, 320 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 20 శాతం రిజర్వుతో కలిపి ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పి ఓ,ఒక ఏ పి ఓ,ఇతర పి ఓ ల చొప్పున మొత్తం 1922 మంది పోలింగ్ సిబ్బందిని రెండవ రాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాండమైజేషన్ విధానం అత్యంత కీలకమని అన్నారు.ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి ఆర్.డి.ఓ నవీన్, హాజరయ్యారు.





## వనపర్తి, పెబ్బేర్ మునిసిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**-నేతలు చిన్నారెడ్డి, మేఘారెడ్డి, శివసేనారెడ్డి.**

(వనపర్తి ఫిబ్రవరి 3 మనం న్యూస్ ప్రతినిధి)మునిసిపల్ ఎన్నికల్లో వనపర్తి, పెబ్బేరు మునిసిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డిలు ఆశాభావం వ్యక్తం చేశారు. పై రెండు మునిసిపాలిటీలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు వారు మంగళవారం బి ఫాన్స్ అందజేశారు. వనపర్తిలో 33 వార్డుల్లో, పెబ్బేరులో 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అఖండ విజయం సాధిస్తారని తెలిపారు. ప్రజలు ప్రతిపక్షాలను నమ్మే పరిస్థితిలో లేరని గత పదేళ్ల కాలం ప్రతిపక్ష నాయకులే బాగుపడ్డారు తప్ప ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. అనంతరం వనపర్తి 33 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్ లకు బి ఫామ్ అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

వంగూర్ ఫిబ్రవరి 03( మనం న్యూస్): వంగూర్ మండల కేంద్రానికి చెందిన బర్ల రాములు 61 సం వయస్సు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేశ్ రావు మరియు మాజీ సర్పంచ్ అక్కి లావణ్యఎల్లాగౌడ్ మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం  జరిగింది

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ బండపల్లి భాస్కర్, వార్డ్ మెంబర్లు ఎ.సుమను, అక్కి మురళి, బండపల్లి శివకుమార్, లట్టుపల్లి మురళి, మాజీ సర్పంచ్ అంజయ్య (ఉల్లంపల్లి) ఎల్లికంటి మురళిమధు, ఏ.రమేష్, , బి.కృష్ణ , .రాఘవేందర్, అరవింద్, కార్యకర్తలు, తదితరులు  పాల్గొన్నారు..

# గుర్తుల కేటాయింపులో ఎక్కడ కూడా పొరపాట్లకు తావివ్వొద్దు

**- నిబంధనల ప్రకారమే అభ్యర్థులకు గుర్తులను కేటాయించాలి...**

**- తెలుగు అక్షర క్రమం ఆధారంగానే అభ్యర్థుల క్రమ సంఖ్య ఉండేలా చూసుకోవాలి....**

**- నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 3 (మనం బ్యూరో): మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల కేటాయింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల గుర్తులను అభ్యర్థుల పేర్లలోని తెలుగు అక్షరమాల క్రమానుసారంగా కేటాయించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

మంగళవారం నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా, వార్డుల వారీగా దాఖలైన నామినేషన్ల ఆధారంగా రూపొందించిన అభ్యర్థుల జాబితాలను రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు కలెక్టర్కు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అభ్యర్థుల పేర్ల ఆధారంగా తెలుగు అక్షరమాల క్రమంలో తయారు చేసిన జాబితాలను, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరపున, అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారికి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తుల కేటాయింపు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ ఉపసంహరణ, గుర్తుల కేటాయింపుపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎన్నికల బరిలో నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు స్వయంగా హాజరై ఉపసంహరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతినిధి లేదా ఏజెంట్ ద్వారా ఉపసంహరణ పత్రాలు అందజేసిన సందర్భంలో



తప్పనిసరిగా సంబంధిత అభ్యర్థికి ఫోన్ చేసి నిర్ధారణ చేసుకోవడంతో పాటు పత్రాలపై ఉన్న సంతకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల అధికారిక బీ-ఫారమ్లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆయా పార్టీలు మొదటగా వెల్లడించిన ఫారం-ఏ ఆధారంగానే బీ-ఫారమ్లు సమర్పించబడ్డాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందన్నారు. ఎన్నికల విధులను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, నాగర్ కర్నూల్ తహసిల్దార్ తబితా రాణి, వివిధ వార్డులకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.








# ఎన్టీఆర్ కళాశాలలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం

మహబూబ్ నగర్, 03ఫిబ్రవరి, (మనం ప్రతినిధి): స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి డాక్టర్ టి చేతనారెడ్డి గైనకాలజిస్ట్ ఆర్వీఆర్ హాస్పిటల్ మహబూబ్నగర్ మాట్లాడుతూ మనమంతా ప్రతి విషయానికి ఏఐపై ఆధారపడడం వలన మానసిక మేధస్సు పై ప్రభావం చూపుతుంది దైనందిన జీవితంలో సరైన సమయానికి ఆహారం, నిద్ర, సోషల్ మీడియా ఎక్కువగా వాడటం, అలానే ఇతరుల దగ్గర ఇలాంటి విషయాలు పంచుకోకుండా ఒంటరిగా ఉండటం వలన నిరాశకు గురికాబడి ప్రవర్తన లోపాలు ఆహార రుగ్మతల వల్ల వంటి మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది.  మహిళల్లో రుతు చక్రం కారణంగా నాలుగు హార్మోన్ల అస్థిరత వలన వారిలో ఆరు ముండ్ల అసమతుల్లత ఏర్పడి చిన్న విషయాలకే అతిగా స్పందించడం వంటి మానసిక సమస్యలకు గురి కావడం, ప్రస్తుతం 15 నుండి 29 సంవత్సరాల వయసున్న పిల్లలు ఎక్కువ సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనివల్ల దేశాభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం కొరకు దైనందిన జీవితంలో సరైన వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం, కొద్ది మొత్తంలోనే కెఫిన్




మరియు ఆల్కహాల్ తీసుకోవడం, క్రమం తప్పకుండా నిద్రపోవడం, సామాజికంగా అందరితో కలిసి పోవడం, మనకు అనుకూలమైన వాస్తవిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం, అధిక మోతాదులో మెడిసిన్స్ తీసుకోకపోవడం వలన ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో దానిని నిర్లక్ష్యం చేయకుండా ఎలా సంరక్షించుకోవాలో విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్. అమాన ముంతాజ్ జహాన్, ప్రిన్సిపాల్. డాక్టర్. పద్మ అనురాధ, ఇ.క్యూ.ఏ.సి. కొ.ఆర్డినేటర్ డాక్టర్. జె. శ్రీదేవి,జంతుశాస్త్రవిభాగాధిపతి.డాక్టర్. యం. ప్రవీణ్ కుమార్, మహిళా సాధికారత ఇంచార్జ్. వాసంతి, డాక్టర్. పి. విజయలక్ష్మీ, జంతుశాస్త్ర అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థినిలు హాజరు కావడం జరిగింది.

# నీ నాయకత్వం అద్వితీయం

**నీ జీవితం జడ్చర్ల జనానికి అంకితం**
**ఊరుకొండ మండల టి ఆర్ ఎస్ అధ్యక్షుడు ధ్యాప వీరారెడ్డి**
**నీ పరిపాలన దక్షత అమోఘం**
**ఎలుగొండ మణిపాల్ రెడ్డి టిఆర్ఎస్ మండల నాయకులు**



ఊరుకొండ ఫిబ్రవరి 3 (మనం న్యూస్): ఊరుకొండ మండల పరిధిలో మంగళవారం ఊరుకొండ పేట మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో,ఊరుకొండ పేట సమీపంలోని శ్రీ శ్రీ శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో మాజీ మంత్రి జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి జన్మదినం పురస్కరించుకొని, అర్చన,అభిషేకం,ప్రత్యేక పూజలు దేవాలయంలో నిర్వహించిన అనంతరం, ఊరుకొండ ప్రధాన రహదారి అయిన కోదాడ జడ్చర్ల హైవే మార్గమధ్యలో ఉరుకొండ ప్రజల ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో,యువకులు పార్టీ అభిమానుల సమక్షంలో కేకు కటింగ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ జన్మదిన వేడుకలో టిఆర్ఎస్ అధ్యక్షుడు ధ్యాప వీరారెడ్డి మాట్లాడుతూ,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించినా రోజుల్లో,ఆకర్షితులై 2014 రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన చర్ల కోల లక్ష్మారెడ్డి రాజకీయ జీవితం పోరాట పంతాలో ఉద్యమనాయకత్వంలో, టిఆర్ఎస్ పార్టీని స్థాపించి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేంద్రంపై తనదైన శైలిలో,జడ్చర్ల జనాన్ని సమీకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంలో అగ్రగామిగా నిలిచాడని జడ్చర్ల జనాలు నీరాజనాలు పలుకుతున్నారు.తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి మంత్రిమండలిలో చర్ల కోల లక్ష్మారెడ్డికి అగ్రభాగాన ప్రాతినిధ్యం వహించాడని ఉద్యమ నాయకుడని,తెలంగాణ తొలి మంత్రిమండలిలో ప్రత్యేక స్థానాన్ని కెసిఆర్ ఆశీర్వాదంతో కేటాయించడం జరిగింది.బంగారు తెలంగాణ రాష్ట్ర లక్ష్యంతో రాష్ట్ర పునర్నిర్మాణం,సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేయడంలో జడ్చర్ల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన లక్ష్మారెడ్డి రాష్ట్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తూ తెలంగాణలో బలమైన నాయకుడిగా నిక్సాన ఉద్యమకారుడుగా గుర్తింపు పొందాడని,అనతి కాలంలోనే రాష్ట్ర ప్రగతి మరియు సంక్షేమంపై ప్రధానంగా దృష్టి సారించారు.కాళేశ్వరం ప్రాజెక్టు,రైతుబంధు,24 గంటలు ఉచిత విద్యుత్తు,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,వంటి అనేకమైన కార్యక్రమాల్లో పరిపాలనలో ముఖ్యమైన మైలురాయిగా నిలిచాయని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో మిశ్రమమైన స్పందన లభిస్తే అభివృద్ధి సంక్షేమ పథకాలను మెచ్చుకుంటే మరికొందరు హామీల అమలు తీరు అప్పులపై విమర్శ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుబంధు రైతు బీమా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి రంగంలో భారీ మార్పులు నాంది పలికారని,ఆసరా పెన్షన్లు,కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,వంటి పథకాల ద్వారా లబ్ధిదారులకు చేరవేయడంలో కృతనిచ్చేడై ప్రజలకు ప్రయోజనకరంగా ప్రత్యక్షంగా తోడ్పాటు అందివ్వడం జరిగింది. అలాగే హైదరాబాదు విశ్వ నగరాన్ని ఐటి హబ్ గ విస్తరించడం,మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి మంచినీళ్లు అందించడంలో అగ్ర భాగాన ప్రజల యొక్క ఆశీస్సులు మన్నలనను పొందుతూ,ముందుకు సాగుతున్న భవిష్యత్తు నాయకుడని అభివర్ణించారు. రాజకీయాల్లో కొందరు నాయకులు పదేళ్ల తెలంగాణ రాష్ట్ర పాలనలో అప్పులు విపరీతంగా పెరిగాయని ఇరిగేషన్ రంగంలో అంచనాలు తప్పని విమర్శలు చేయడం మానుకోవాలని హితోపలికారు.తదనంతరం ఉరుకొండ మండల టిఆర్ఎస్ నాయకులు ఎల్లుగొండ మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ,



మాజీ మంత్రి జడ్చర్ల చర్ల కోల లక్ష్మారెడ్డి రాజకీయాల్లో తెలంగాణ ఉద్యమంలో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడని,ఉద్యమ నాయకుల్లో తెలంగాణ ఆవశ్యకతను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిన నాయకుడని కొనియాడారు. పరిపాలన సంస్కరణలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి కొత్త జిల్లాలను,మండలాలను పంచాయతీలను ఏర్పాటు చేయడంలో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నాడని సంభాషించారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలన దార్శని కథలలో,ముందు చూపుతో అరుదైన పథకాలను ప్రవేశపెట్టిన,తెలంగాణ ఆవశ్యకతను భారతదేశమే నివ్వెర పోయేల ఆకర్షించడంలో అతియోశక్తి లేదని అభిప్రాయం వెలుబు చారు.ఇట్టి జన్మదిన వేడుకలో స్థానిక సర్పంచ్ మంజుల శ్రీనివాసులు,మాజీ ఎంపీపీ బక్క రాధా జంగయ్య,రామ్ రెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ గోపాల్ గుప్తా,టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గిరి నాయక్, జగినాలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్, బొమ్మరాజు పల్లి మాజీ సర్పంచ్ శేఖర్,గుండ్ల గుంట పల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సి ఎల్ ఆర్ యువజన సంఘు నాయకులు,అభిమానులు మహిళలు పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ మున్సిపల్ అభ్యర్థులకు బిఫారంలు అందజేత

**అభ్యర్థుల జాబితాలో స్వల్ప మార్పులు...**
**కార్యకర్తల ఏకాభిప్రాయంతో వనపర్తిలో రెండు వార్డుల లో అభ్యర్థుల మార్పు**
**పెబ్బేరు 4వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థిగా ఎం బి బి ఎస్ విద్యార్థిని పవిత్ర**





వనపర్తి, ఫిబ్రవరి 3 ( మనం న్యూస్):: వనపర్తి మున్సిపల్ ఎన్నికలలో పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులుగా నిర్ణయించిన వారికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో మంగళవారం మాజీ శాసన మండలి చైర్మన్, వనపర్తి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ స్వామి గౌడ్, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి ఫారం లు అందజేశారు. పెబ్బేరు మండల కేంద్రంలో పెబ్బేరు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు అందజేశారు.

మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భారత్ రాష్ట్ర సమితి అభ్యర్థుల జాబితాలో వ్యూహాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో విస్తృతంగా సంప్రదింపులు జరిపిన అనంతరం వనపర్తి లోని రెండు వార్డుల లో అభ్యర్థులను మార్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

వనపర్తి మున్సిపాలిటీలో 4వార్డు అభ్యర్థిగా మాదరావపల్లి బాలరాజు, 24వార్డు అభ్యర్థిగా శిరీష రమేష్ గౌడ్లను కార్యకర్తల ఏకాభిప్రాయంతో ప్రకటించారు. అలాగే పెబ్బేరు మున్సిపాలిటీ 4వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎంబిబిఎస్ విద్యార్థిని పి పవిత్రను ప్రకటించడం విశేషంగా మారింది. ఈ నిర్ణయంతో యువతకు, విద్యావంతులకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించినట్లయ్యిందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

బీ-ఫారాలు అందుకున్న అభ్యర్థులు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి, సమన్వయంతో పనిచేస్తూ ఘన విజయం సాధించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, స్వామి గౌడ్ ఆకాంక్షించారు.

పార్టీపట్ల విధేయత, నాయకత్వంపై విశ్వాసం కలిగిన వారిని గుర్తించి, విస్తృత సమాచారం సేకరించి అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థులను ఎంపిక చేశామని పేర్కొన్నారు.

పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మిత్రపక్షమైన సిపిఎం పార్టీకి రెండు సీట్లు కేటాయించి, ప్రజా సమస్యల పట్ల స్పందించే పార్టీపై తన ఉదారతను చాటుకున్నారు . ప్రజల మధ్య ఉండే క్రియాశీల నాయకులకు ప్రాధాన్యత ఇస్తూ



# మహిళా సమాఖ్య సొంత భవనానికి స్థల పరిశీలన

అడ్డాకుల ఫిబ్రవరి 3 (మనం న్యూస్): అడ్డాకుల మండలం పెద్ద మునగల చేడ్ గ్రామం మహిళా సమాఖ్య సొంత భవనం ఏర్పాటుకు అడుగులు ముందుకు పడుతున్నాయి. ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, మేఘ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామం లో మహిళా సమైక్య సొంత భవనాలు నిర్మించాలని సంకల్పించారు. అందుకోసం సర్పంచ్ చిట్టిబాబు, పంచాయతీ కార్యదర్శి శ్వేత, గ్రామ వివోఏ చంద్రకళ, గ్రామ పెద్దలు సంజీవరెడ్డి కలిసి గ్రామములో 104 సర్వే నెంబర్లు లో ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణానికి స్థలం పరిశీలించారు. మహిళా సమాఖ్య భవన నిర్మాణం డిజైన్కు అనుగుణంగా ప్రభుత్వ స్థలం కేటాయించారు.అతి త్వరలో భవనం నిర్మించి మహిళల కోసం అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టిబాబు, పంచాయతి కార్యదర్శి శ్వేత, సంజీవరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన, గ్రామీణ ప్రజలకు క్షయ వ్యాధిపై సంపూర్ణంగా అవగాహన పెంచాలి

**- ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలలలో 100% ప్రగతి సాధించాలి...**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 3 (మనం బ్యూరో): బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశ కార్యకర్తల దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రఫిక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

నాగర్ కర్నూల్ జిల్లాలోని గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న గ్రామస్తులకు ప్రత్యేకంగా క్షయ వ్యాధిపై అవగాహన పెంచి వ్యాధిని ప్రారదోలాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులకు తప్పనిసరిగా తేమడ పరీక్ష, ఎక్సరేలు తీయించి వ్యాధి నిర్ధారణ అనంతరం వెంటనే మందులు అందజేయాలని ఆయన సూచించారు. లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న మాట్లాడుతూ.. దీర్ఘకాలిక ఆసంక్రమిత వ్యాధులు, గర్భవతుల నమోదు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయుటలో తప్పనిసరిగా 100% లక్ష్యసాధన చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని,ఆరోగ్య సిబ్బంది మెహనాజ్, సుంకోజు శ్రీనివాసులు, శశికళ, నాగేష్, బొజ్జమ్మ, సుమిత్ర, చంద్రశేఖర్, వరలక్ష్మి , జకియా, విజయలక్ష్మి, హెలెన్, జ్యోతి, అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

**జనసంద్రంగా మారిన జడ్చర్ల**
**విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం...**
**అడుగడుగునా భారీ గజమాలలతో సత్కారం...**

జడ్చర్ల, ఫిబ్రవరి 3 (మనం న్యూస్) : పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధిగా పేరుగాంచిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు జడ్చర్ల పట్టణమంతా జనసంద్రంగా మారింది అడుగడుగునా భారీ గజమాలలతో ప్రజలు ఆయనకు స్వాగతం పలికారు మంగళవారం జడ్చర్ల పట్టణంలోని ప్రేమ్ రంగా గార్డెన్లో ఆయన పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 1,296 మంది అభిమానులు కార్యకర్తలు రక్తదానం చేశారు ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరించి ఎంతోమంది ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్నారు అత్యవసర సమయంలో ప్రమాదాలు జరిగినప్పుడు, శస్త్రచికిత్సల సమయంలో అలాగే ప్రసవ సమయంలో రక్తం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందన్నారు మనం రక్తం ఇచ్చిన కొద్ది రోజుల్లోనే మన శరీరంలో కొత్త రక్తం తయారవుతుంది, దీనివల్ల శరీరం మరింత ఉత్సాహంగా ఉంటుందన్నారు రక్తాన్ని కృత్రిమంగా ఫ్యాక్టరీలలో తయారు చేయలేము. మానవత్వం ఉన్న మనుషులు ఇస్తేనే అది ఇతరులకు సహాయపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, దేవా, లత, చైతన్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిట్టల మురళి, ఇంతియాజ్ అహ్మద్ ఖాన్ శ్రీకాంత్, రఘుపతి రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## వెల్దండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఉఇ గ్రూప్ ఏర్పాటు చేయాలి

వెల్దండ ఫిబ్రవరి 03( మనం న్యూస్ ): ఈరోజు వెల్దండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాలరావు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వెల్ధండ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ౹ఇ,ఆజ్కిఇ, ఇఉఇ గ్రూపులు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో కలవు. వాటితోపాటుగా నూతనంగా ఏఉఇ గ్రూపు ను ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. మన దేశ చరిత్ర,సంస్కృతి గురించి విద్యార్థులు తెల్సుకోవడంతో పాటుగా టీచర్, పోలీసు, ఆర్మీ, లాయర్ , గ్రూప్-1,2,3 ఎగ్జామ్స్ లల్లో ఉద్యోగాలు సాధించడానికి ఏఉఇ గ్రూపు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కావున ఈ ప్రాంతంలోని దళిత ,బహుజన,ఆదివాసీ గిరిజన పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెల్ధండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఉఇ గ్రూప్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సంతోష్,రమేష్, కార్తీక్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ ఉపాసంహరణ అభ్యర్థుల జాబితాను పరిశీలించన కలెక్టర్





మహబూబ్ నగర్, 03జనవరి, (మనం ప్రతినిధి): 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లాలోని భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నిర్వహించిన నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా తయారీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ భూత్పూర్ మున్సిపల్ పరిధిలో 10 వార్డు లు,దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని, నిర్దేశిత సమయంలోగా ప్రక్రియ పూర్తి చేసి నిబంధనల ప్రకారం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా వీడియోగ్రఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో (కలెక్టరేట్)కంట్రోల్ రూమ్ నం. ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు 08542-241165 సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు అన్నప్రసానం





హన్వాడ ఫిబ్రవరి 03 (మనం న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామం అంగన్వాడి కేంద్రం లో పెద్దదర్పల్లి గ్రామంలో ఏ ఎల్ ఎం ఎస్ సి నూతన అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ మరియు మద్దతు కమిటీ మరియు 6 నెలలు నిండిన చిన్నారులకు అన్న ప్రసానం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దీప్తి రఘురాం గౌడ్.దీప్తి రఘురాం గౌడ్ మాట్లాడుతూ అంగన్వాడి యొక్క సేవలు ప్రతి తల్లిదండ్రులు ఆరు సంవత్సరాల లోపు తమ పిల్లలను చేర్పించి వారి యొక్క భవిష్యత్తు పునాదులు వెయ్యాలని అలాగే ప్రభుత్వం భారతదేశంలోని ప్రతి ఒక్క కిషోర బాలికల గురించి, మరియు గర్భిణి స్త్రీల గురించి, మరియు బాలాంతల గురించి, ఇస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని అందరు కూడా ఆరోగ్యవంతంగా ఉండాలన్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచన అనుగుణంగా సద్వినిగా పరచుకోవాలని కోరారు. గ్రామస్థాయిలో అంగన్వాడీలలో పిల్లలకు అక్షరాలు దిద్దడం నేర్పించి, ప్రాథమిక విద్యకు పునాది వేస్తారు. అంగన్వాడీలలో పిల్లలకు ఆటలు, పాటలు మరియు కథల ద్వారా నేర్పబడుతుంది. ఇది పిల్లలకు చదువుకోవడం ఒక ఆహ్లాదకరమైన అనుభవంగా మారుస్తుంది. అంగన్వాడీలలో అక్షర అభ్యాసం కార్యక్రమాలు సాధారణంగా తల్లిదండ్రుల భాగస్వామ్యంతో నిర్వహించబడతాయి. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంటి వద్ద కూడా అక్షరాలు నేర్పడానికి ప్రోత్సహించలని వారు తెలిపారు. కాబట్టి గ్రామంలో ఉన్న అందరూ చిన్న పిల్లలను అందరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు మరియు వార్డ్ మెంబెర్స్ ఆటో వెంకటయ్య, సరళ, సత్యమ్మ, యూపీఎస్సీ హెడ్మాస్టర్ రవిశంకర్, అంగన్వాడి ఉపాధ్యాయులు సుభద్ర, పద్మ, గోవిందమ్మ, ఆయలు నాగమణి, నరసమ్మ, మనిల్, గోవర్ధన్, నవీన్ మరియు చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

వెల్దండ ఫిబ్రవరి 03 (మనం న్యూస్ ) ఈరోజు వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజా వేదికలో బొల్లంపల్లి గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు సంతోష్ మాట్లాడుతూ బొల్లంపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించి, బొల్లంపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు ఫీల్ అసిస్టెంట్ లపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గత రెండు సంవత్సరాలుగా 2023 నుండి 2025 వరకు బొల్లంపల్లి గ్రామపంచాయతీకి ఉఎఖి ద్వారా వచ్చిన నిధులు ఎన్ని ఏ పని కోసం ఎంత ఖర్చు చేశారో వివరాలు చెప్పాలని ప్రజావేదికలో ప్రశ్నించారు. ఈ మేరకు ఎంపీడీవో మాట్లాడుతూ నిధులకు సంబంధించి వివరాలు అందించి ఉపాధి హామీ పథకంలో విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# త్రాగునీటి కొరత రాకుండా వేసవి యాక్షన్ ప్లాన్ రెడీ

**క్షేత్రస్థాయిలో అధికారుల అప్రమత్తం ఊరుకొండ మండల అభివృద్ధి అధికారి కృష్ణయ్య...**



ఊరుకొండ ఫిబ్రవరి 3 (మనం న్యూస్): ఊరుకొండ మండల పరిధిలోని మంగళవారం పలు గ్రామాల్లో పర్యటించిన ఊరుకొండ మండల అభివృద్ధి అధికారి.పలు గ్రామాలలోని పంచాయతీ సర్పంచులు స్థానిక పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఊ రుకొండ మండల గ్రామ పంచాయతీలలో సమీపిస్తున్న వేసవికాలంలో తాగునీటియొద్దని తట్టుకునేందుకు ప్రభుత్వ అధికార యంత్రాంగం సిద్ధమవుతుందని, భూగర్భ జలాల్లో నీటి నిలువలు తగ్గిపోవడం భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, అధికారులను అప్రమత్తం చేశారు. తదనంతరం గ్రామీణ ఆవాసాలను త్రాగునీటి అవసరాల కోసం జూన్ నెల వరకు రానున్న మూడు నెలల్లో ఎలాంటి గడ్డు పరిస్థితి వచ్చిన ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యామ్నాయం ప్రణాళికలుఅమలు చేసుకోవాలని నీటి ఎద్దడిని నివారించేందుకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో చేతిపంపులు,మోటర్లు మరమ్మతులు చేయించడంతోపాటు పైపులైన్లు సరిచేకోవాలని, వేసవికాలంలో మిషన్ భగీరథ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే రైతుల బోరు బావులను అద్దెకు తీసుకొని కూడా నీటి సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని,ప్రతి ఇంటికి శుద్ధి చేసిన మంచినీటిని అందించే ప్రక్రియలో ఎక్కడ లోటు పాట్లు లేకుండా,స్థానికంగా పంచాయతీ కార్యదర్శి నిరంతర పర్యవేక్షణ ఎంతైనా అవసరం ఉందని,సూచనలనుస్తూ స్థానికంగా ప్రజలతో వేసవికాల అవసరాల కోసం నిమగ్నం అవ్వాలని మార్గదర్శకాన్ని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రానున్న వేసవి కాలా మంచినీటి కొరతను అధికమించే సందర్భంలో,రాష్ట్ర స్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు అధికారులను అప్రమత్తం చేయడంలో నిమగ్నమై ఉన్నది. అత్యవసరంగా ప్రజలు త్రాగే మంచినీటి కోసం అల్లాడకుండా ప్రతిరోజు నీటి సరఫరా సరి అయిన రీతిలో జరుగుతుందా లేదా అని మిషన్ భగీరథ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు.గ్రామ మండల స్థాయిలో అవసరమనుకుంటే దాతలను ప్రేరేపించి మంచినీటి ఎద్దడి లేకుండా ( మంచినీటి కొరత లేకుండా )పలు ప్రణాళికలను పకడ్బందీగా సిద్ధం ఆర్డబ్ల్యూఎస్ అధికారుల సేవలను వినియోగించుకోని సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని వ్యక్తపరిచారు. క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా అధికారులు ఎప్పటికప్పుడు సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించి ప్రతి గ్రామంలో త్రాగునీటి సరఫరా కొనసాగేల చేయలన్నారు.వేగంగా పెరుగుతున్న జనాభాకు అవసరాలకు అనుగుణంగ అత్యవసరమైతే ట్యాంకర్ల సహాయంతో త్రాగునీరు అందించాలని పునరుద్ఘటించారు.ఇట్టి కార్యక్రమంలో మండల్ లేవల్ టీం సభ్యులైన శ్రీమతి సంధ్య,డిప్యూటీ ఎగ్జిట్ ఇంజనీర్ శ్రీ రోహిత్,అసిస్టెంట్ ఇంజనీరు,శ్రీ లక్ష్మణ్ ఎంపీఓ,సంబంధిత గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది...



## పదోన్నతి పై బదిలీ.. ఘనంగా వీడ్కోలు

(వనపర్తి ఫిబ్రవరి 3 మనం న్యూస్ ప్రతినిధి) : పెద్దమందడి మండల కేంద్రంలోప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న ఓం ప్రకాష్ సబ్ యూనిట్ ఆఫీసర్ పదోన్నతి పై ఆత్మకూరుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా వైద్య సిబ్బంది శాలువ,పూలమాలలతో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మంజుల మాట్లాడుతూ..ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 7 సంవత్సరాలకు పైగా హెల్త్ సూపర్వైజర్ గా విధులు నిర్వహించారని, పదోన్నతి పై వెళ్తున్న సందర్భంగా విధి నిర్వహణలో చేసిన అయన సేవలు ఎప్పుడుగుర్తుంటాయని ఆమెసూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశస్విని,వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన, గ్రామీణ పి.హెచ్.సి లలో రోగులకు మెరుగైన రక్త పరీక్షలు నిర్వహించాలి

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 3 (మనం బ్యూరో): నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుటకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నూతన ల్యాబ్



టెక్నీషియన్ నియామక పోస్టులలో విధులలో చేరిన 15 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్ మంగళవారం ప్రత్యేకంగా సన్మానించారు. గ్రామీణ గిరిజన పట్టణ ప్రాంతాల ఆరోగ్య సేవలు మెరుగుపరుటకు ల్యాబ్ టెక్నీషియన్లు దోహదపడాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు వైద్యులు సూచించిన మూత్ర, రక్త పరీక్షలు తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్ కు అవసరమైన రక్త నమూనాలు పంపించి వ్యాధి నిర్ధారణలో రోగులకు తోడుపాటుగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి , ప్రోగ్రాం అధికారులు వైద్యులు రఫీక్, ప్రదీప్, రాజశేఖర్, జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ సంఘూ అధ్యక్షుడు పి.కళ్యాణ్ కృష్ణ రావు, ల్యాబ్ టెక్నీషియన్లు చంద్రశేఖర్, ఆంజనేయులు, నారాయణ,శశికుమార్, శ్రీధర్ రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిది పథకం ధరకాస్థుల తేదీ పొడగింపు

మహబూబ్ నగర్ టౌన్, 03 ఫిబ్రవరి (మనం న్యూస్): ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎస్సీ విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం 2025-26 సంవత్సరానికి దరఖాస్తు చేసుకొనుటకు మార్చి 31 2026 వరకు మరోసారి అవకాశం ఇస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు డి. సునీత ఒక ప్రకటనలో తెలిపారు. కావున మహబూబ్ నగర్ జిల్లాలో గల అర్హులైన ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ దరఖాస్తు ఈపాస్ వెబ్ సైట్ నందు 'టీజీపాస్.సి. జీ. జీ.గోవ్.ఇన్' నందు చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఇతర వివరాలకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరని ఆమె తెలియజేశారు. 8121591954, 7730909838

## జిల్లా ఆరోగ్య కేంద్రంలో హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించుకోవాలి

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవికుమార్...**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 3 (మనం బ్యూరో,): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సేవలను జిల్లాలోని గర్భిణీలు, బాలింతలు, ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా ఈ యొక్క సేవలను వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవికుమార్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని హెల్ప్ డెస్క్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వస్తున్న గర్భవతులకు, బాలింతలకు, ఆశా కార్యకర్తలకు,





మహిళలకు, హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారిగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతిరోజు నిర్వహిస్తున్న రికార్డులను ప్రత్యేకంగా పరిశీలించారు. హైరిస్కు ఉన్న గర్భవతులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రికి వస్తున్న గర్భవతులకు గర్భిణీ చెక్అప్ లు, ప్రసవాలకు తప్పనిసరిగా స్త్రీ వైద్య నిపుణులకు చూయించి వారికి సేవలు అందించాలని ఆయన సూచించారు. గర్భిణీలు బాలింతలకు ఉచిత రవాణా కొరకు 102,108 ఆరోగ్య సేవలు వినియోగించాలన్నారు. వారికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ ఓరుగంటి శ్రీనివాసులు, నరసింహ, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి, పద్మ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.